
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పల్నాడు జిల్లా వార్తలు

5

సోమవారం 12 మే 2025



ఉష్ణోగ్రత (అంచనా)

12-5-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	43	27
తెనాలి	42	28
నరసరావుపేట	42	27
బాపట్ల	41	28
రెంటచింతల	42	29
చీరాల	41	28

హాజరుకు.. గంతలు

- ఫోన్‌తో ఏ మార్చి హాజరు
- ఐ-ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌కు గంతలు
- ఆరోగ్య శాఖలో మాయ మశ్చీంద్రులు
- సమయం, స్థలం మార్చి హాజరు నమోదు
- మూడు జిల్లాలో 71 మందికిపైగా చర్యలకు రంగం సిద్ధం



కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. పేరుకు ఇద్దరు ఉన్నా ఒక్కరు కూడా సక్రమంగా విధుల్లో ఉండరు. మారుమూల ప్రాంతాల్లో అయితే వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో కూడా ఎవరికీ తెలియడంలేదు.

- జడ్పీ సమావేశాల్లో జడ్పీటీసీల ఫిర్యాదు

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో సేవలు సక్రమంగా అందడంలేదు. అత్యవసరంగా వెళ్లినా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉండటంలేదు. అడిగితే మీటింగ్‌కు లేదంటే క్యాంపునకు వెళ్లారంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లోని పెద్దాస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది.

- రోగుల ఆవేదన

గుంటూరు సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో ఇదీ పరిస్థితి. వైద్యులు, వైద్య సిబ్బంది కొరత వల్ల ఈ పరిస్థితి అని అనుకుంటే తప్పులో కాలేసినట్లే. అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను అందిపుచ్చుకుని వైద్యులు, వైద్య సిబ్బంది తమకు కావాల్సినప్పుడు విధులకు వచ్చి వెళ్లిపోతున్నారు. కొందరైతే ఆస్పత్రులకు రాకుండా విధుల్లో ఉన్నట్లు హాజరు వేసుకుంటున్నారు. వేళలను పాటిస్తూ తప్పనిసరిగా విధుల్లో ఉంటూ రోగులకు అందుబాటులో వైద్యులు, వైద్య సిబ్బంది ఉండేలా ప్రభుత్వం పక్కాగా హాజరును అమలు చేస్తుండగా.. విధులకు గైర్హాజరయ్యేందుకు పలువురు అడ్డదారులు తొక్కుతున్నారు. పల్నాడు జిల్లాలో పది మంది వైద్యులు, 20 మంది సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, గుంటూరు జిల్లాలో 17 మంది వైద్యులు, ఇద్దరు హెల్త్ ఎడ్యుకేటర్లు, 10 మంది పారామెడికల్ సిబ్బంది, బాపట్ల జిల్లాలో 12 మంది డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బందిపై రాష్ట్ర అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదులు వెళ్లడం కలకలం రేపుతుంది.

చర్యలు తీసుకున్నా మారరా..

ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌లో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై రాష్ట్ర ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 140 మంది సిబ్బందిని శాశ్వతంగా విధుల్లో నుంచి తొలగించారు. వారిలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న డాక్టర్లు కూడా ఉన్నారు. ఒక వైపు ప్రభుత్వం ఇంత సీరియస్‌గా ఉన్నా కొందరు అధికారులు, సిబ్బందిలో ఏ మాత్రం మార్పు రాకపోవడం గమనార్హం.

సెట్టింగ్స్‌లో మార్పులు చేసుకుని..

ఐ-ఫోన్ ఆధారంగా తేదీ, సమయం, ఊరు మార్చి ఎఫ్‌ఆర్‌ఎస్(ఫేషియల్ రెకగ్నైజేషన్ సిస్టం) యాప్‌ను పక్కదారి పట్టిస్తున్నారు. ఫోన్‌లో ఉన్న స్టాండర్డ్ సమయం మార్చి ఎప్పుడు హాజరు వేసినా సకాలంలోనే వేసినట్లుగా చూపించేలా సెట్టింగ్స్‌ను మార్చేసుకుని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను బురిడీ కొట్టేస్తున్నారు. ఉదాహరణకు ఉదయం 9 గంటలకు ఆరోగ్య కేంద్రంలో ఉండాల్సిన ఉద్యోగి ఆ పరిసరాల్లోకి వెళ్లి ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారా హాజరు వేయాలి. జీపీఎస్‌లో మార్పుల ద్వారా ఇంట్లో ఉన్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నట్లు చూపించవచ్చు. ఉదాహరణకు సాయంత్రం 4 గంటలకు చివరి హాజరు వేసి ఉద్యోగి ఇంటికి బయలుదేరాలి. కానీ ఫోన్‌లో స్టాండర్డ్ సమయం మార్చి సమయాన్ని ముందుకు వెనక్కి మార్చే వెసులుబాటు ద్వారా మధ్యాహ్నం 2 గంటలకే సాయంత్రం 4 గంటల హాజరు కూడా వేస్తున్నట్లు తెలుస్తుంది.

పల్నాడు, గుంటూరు జిల్లాల్లో మరీ దారుణం..

ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ విషయంలో ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉన్నా కొందరు వైద్యుల తీరులో మార్పు రావడం లేదు. ఎఫ్ ఆర్‌ఎస్ అప్రూవల్ అంతా వైద్యుల చేతుల్లోనే ఉంటుంది కాబట్టి వారు ఇష్టానుసారంగా వ్యవహ రిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కొందరు డాక్టర్లు 104 డ్యూటీకి వెళ్తున్నామని చెప్పి అక్కడ ఒక్క ఫొటో దిగి సిబ్బందికి పని అప్పగించి వెళ్లిపోతున్నట్లు ఆరోపణలున్నాయి. మధ్యాహ్నం తర్వాత చాలామంది వైద్యులు విధుల్లో ఉండటం లేదని ఆరోపణలు ఉన్నా జిల్లా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రభుత్వానికి ఫిర్యాదు వెళ్లాయి. ఉదాహరణకు పల్నాడు జిల్లా కృష్ణా నది సమీప మండలంలోని ఓ డాక్టర్, ఎంపీహెచ్‌ఈవో సమయానికి విధులకు హాజరు కాకుండానే హాజరైనట్లు చూపిస్తున్నారని ప్రభుత్వానికి ఇటీవల పలువురు ఫిర్యాదు చేశారు.

సచివాలయం.. గందరగోళం

పాలనను ప్రజలకు దరి చేర్చాలి.. వారి గడప వద్దే ప్రభుత్వ సేవలు అందించాలని గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి.. దానిని ఓ ప్రహసనంగా నడిపింది. పోస్టింగ్‌ల దగ్గర నుంచి పనుల వరకూ అంతా గందరగోళమే. కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ప్రక్షాళనకు సిద్ధమవ్వగా.. అదో ప్రహసనంగా మారింది. గత ప్రభుత్వ మార్గదర్శకాల్లో నెలకొన్న అస్పష్టత.. సిబ్బంది సంఖ్యలో లెక్కలు లేకపోవడం.. అసలు ఏ శాఖలో ఎవరు ఉంటున్నారు.. ఎవరు ఎక్కడ పని చేస్తున్నారు. ఎవరు ఏ పని చేస్తున్నారనే విషయంలోనే స్పష్టత లోపించింది. సచివాలయాలను ప్రజాప్రయోజనంగా మార్చడానికే ప్రభుత్వం ఈ రేషనలైజేషన్ నిర్ణయం తీసుకుంది. కానీ క్షేత్రస్థాయిలో అనేక చిక్కుముడులు అలానే ఉన్నాయి. వాటి విషయంలో స్పష్టత ఇవ్వకుండా హడావిడిగా ఈ ప్రక్రియ చేపడితే అది కాస్తా మొక్కుబడి తంతుగా మారి అసలు ఉద్దేశం నీరుకారిపోయే ప్రమాదం ఉంది.

- ప్రహసనాన్ని తలపిస్తున్న క్రమబద్ధీకరణ
- ఇప్పటికే వివిధ విభాగాల్లో సిబ్బంది డిప్యూటేషన్
- గుంటూరులో మిగులు.. బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కొరత
- మార్గదర్శకాల్లోనే అస్పష్టత.. కొలిక్కి తెచ్చేందుకు కసరత్తు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సచివాలయ వ్యవస్థ ఏర్పాటు నుంచి, సిబ్బంది నియామకం వరకు ప్రతి దశలోనూ వైసీపీ ప్రభుత్వం లోపాల పుట్టగా మార్చింది. ఓ ప్రణాళిక లేకుండా సిబ్బంది నియామకాన్ని ఆయా వార్డులు, గ్రామాల అవసరాలను బట్టి కాకుండా మమ అనిపించే విధంగా తంతును పూర్తి చేసింది. ఇక మున్సిపాలిటీ, అంగన్వాడీలు ఇలా పలు విభాగాలకు సమాంతరంగా ఆ వ్యవస్థ పనిచేస్తుండడంతో ఉద్యోగులు ఒకరి మీద ఒకరు ఫిర్యాదు చేసుకునే వరకు పలుసార్లు వెళ్లడం ఆ వ్యవస్థ డొల్లతనానికి సూచికగా నిలిచింది. వాటిని సరిదిద్ది సచివాలయాల క్రమబద్ధీకరణ చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని సర్దుబాటు చేసే ప్రక్రియను చేపట్టింది. అయితే గత ప్రభుత్వం అవలంబించిన అస్తవ్యస్త విధానాలకు తోడు, ప్రస్తుతం జారీ చేసిన మార్గదర్శకాలలో కూడా స్పష్టత లేకపోవడంతో క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రహసనాన్ని తలపిస్తోంది. పలువురు సచివాలయ ఉద్యోగులు ఇప్పటికే డిప్యూటేషన్‌పై వివిధ విభాగాల్లో ఉన్నారు. దీంతో సర్దుబాటు ప్రక్రియ సిబ్బందిని అయోమయంలో నెట్టివేసింది.



అవసరం లేని విభాగాల్లో 2,200 మంది సిబ్బంది...

సచివాలయాలను కొలువుదీర్చినప్పుడు 21 విభాగాలను గుర్తించి.. పోస్టింగ్‌లకు వచ్చేప్పటికి 11 శాఖలకే పరిమితమైంది. ఇక శాఖల వారీగా ఉద్యోగులను సగటున ఒక్కో సచివాలయంలో 9 మందిని నియమించింది. సరే వీరికి విధుల అప్పగింతలో గందరగోళమే నడిచింది. తీర ప్రాంతమే లేని చోట ఫిషరీస్ అసిస్టెంట్‌ను కేటాయించారు. ఇలా అవసరం లేని చోట మూడు జిల్లాల పరిధిలో దాదాపు 2,200 మంది వరకు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం తేల్చింది. సచివాలయాల ఏర్పాటు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జరిగింది. బాపట్ల, పల్నాడు జిల్లాలుగా ఆవిర్భవించినప్పుడు సరిపడా సిబ్బంది లేకపోవడంతో వివిధ విభాగాల అవసరాలకు పలువుర్ని డిప్యూటేషన్ ప్రాతిపదికన నియమించుకున్నారు. వీరిలో అధికశాతం సచివాలయ సిబ్బందే ఉన్నారు.

ప్రస్తుతం చేపడుతున్న సర్దుబాటులో భాగంగా మిగులు సిబ్బందిని క్రమబద్ధీకరణలో భాగంగా కొత్తగా ఏర్పాటయ్యే సచివాలయాల్లో కొలువుదీర్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కానీ గుంటూరు జిల్లాలో సచివాలయ సిబ్బంది అదనంగా ఉండే అవకాశం ఉంది. బాపట్ల, పల్నాడు జిలాల్లో ఆ పరిస్థితి లేదని తెలుస్తోంది. మరోవైపు రేషనలైజేషన్ కసరత్తు జరుగుతుండగానే అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఎప్పటికకప్పుడు ప్రభుత్వానికి నివేదించేందుకు నియోజక వర్గానికి 5 గురు సచివాలయ సిబ్బందిని కేటాయించాలని ఆదేశాలు రావడంతో మొత్తం ప్రక్రియే గందరగోళాన్ని తలపిస్తోంది.



పిడుగురాళ్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి పగుళ్లు

రెండేళ్లకే.. మళ్లీ పగుళ్లు

- ఇప్పటికి రెండు సార్లు సిమెంట్ పూత
- ఉంటుందా.. కూలుతుందా అని భయం
- నాణ్యతా లోపంతో జానపాడు పీహెచ్‌సీ భవనం

పిడుగురాళ్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): జానపాడు రోడ్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించి రెండేళ్లు కూడా నిండకుండానే మళ్లీ పగుళ్లిచ్చింది. ఇప్పటికి రెండు సార్లు పగుళ్లకు సిమెంట్ పూత పూశారు. అయినా ఇంకా భవనంలో పలుచోట్ల పెచ్చులు ఊడుతుండటంతో పాటు గోడలకు పగుళ్లు కనిపిస్తున్నాయి. దీంతో భవనం ఉంటుందా.. కూలుతుంతా అని వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు రోగుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించారు. దీంతో ఇప్పుడు భవనాలు పగుళ్లతో నాణ్యతా లోపాలు వెలుగుచూస్తున్నాయి. పనులను 2021లో మొదలుపెట్టి 2022 అక్టోబరులో పూర్తి చేసి ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే ప్రారంభించిన ఏడాదిలోపే భవనానికి పలుచోట్ల పెచ్చులూడాయి. దీంతో అప్పటికప్పుడు సిమెంట్ పూతతో పగుళ్లను కప్పేశారు. ఆ తర్వాత ఆరు నెలలకే భవనం లోపల, బయట నెర్రెలిచ్చి పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో చికిత్స కోసం వచ్చే వారితో పాటు అక్కడ పని చేసే వైద్యులు, సిబ్బంది కూడా భయంతో కాలం గడుపుతున్నారు. భవనంలోని అన్ని గదులకు లోపల, వెలుపల భాగంలో పగుళ్లు వస్తున్నాయి. సంబంధిత అధికారులు భవనాన్ని పరిశీలించి నాణ్యతా లోపాన్ని గుర్తించి మరమ్మతులు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అమరావతి ఉద్యమ నేతలకు

పెద్దపీట



రాయపాటి శైలజ



ఆలపాటి సురేష్



డాక్టర్ రవి వేమూరి



మల్లె ఈశ్వరరావు

- ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా రాయపాటి శైలజ
- 'విధ్వంసం' రచయిత ఆలపాటి సురేష్‌కు ప్రెస్ అకాడమీ చైర్మన్
- వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా మల్లె ఈశ్వరరావు
- ఏపీఎన్‌ఆర్‌టీఎస్ చైర్మన్‌గా తెనాలివాసి డాక్టర్ రవి వేమూరి

గుంటూరు, తూర్పు, తెనాలి, మే 11 (ఆంధ్రజ్యోతి): తాజాగా ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో అమరావతి ఉద్యమ నేతలతో పాటు విధేయ నేతలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన నలుగురు నేతలను కీలక కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు వరించాయి. అమరావతి జేఏసీ నేతగా గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ రాయపాటి శైలజకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవి, అమరావతి ఉద్యమ నేపథ్యం, గత ఐదేళ్ల అరాచక పాలనపై 'విధ్వంసం' అనే నవలా రచయిత ఆలపాటి సురేష్‌కు ప్రెస్‌అకాడమీ ఛైర్మన్ పదవి ఇచ్చి వారి సేవలను గుర్తించింది.

● రాయపాటి శైలజ మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు సోదరుడైన గోపాలకృష్ణ (చిన్ని) కుమార్తె. రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్నా ఆమె పెద్దగా రాజకీయాల్లో లేరు. వైసీపీ ప్రభుత్వం తెరమీదకు తెచ్చిన మూడు రాజధానులను వ్యతిరేకిస్తూ శైలజ పోరు బాటతో తెరపైకి వచ్చారు. అమరావతి రక్షణ కోసం ఏర్పాటైన అమరావతి పరిరక్షణ సమితిలో భాగస్వామిగా మారి ఉద్యమాన్ని ముందుండి నడిపారు. 2020 మార్చి 8న చేపట్టిన కనకదుర్గమ్మ ముడుపుల కార్యక్రమంలో ఆమెపై పోలీసులు విరుచుకుపడినా వెనక్కి తగ్గలేదు. ఆ తర్వాత న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్రలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. 54 రోజులు సాగిన పాదయాత్రలో ఆమె అగ్రభాగాన నిలిచారు. వెయ్యిరోజుల ఉద్యమ నేపథ్యంలో చేపట్టిన మహాపాదయాత్ర-2.0లో కూడా శైలజ కీలకపాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో అమరావతి ఉద్యమంలో ఆమె పోరాటాన్ని గుర్తించిన ప్రభుత్వం ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవి ఇచ్చి గౌరవించింది.

● తెనాలికి చెందిన ఆలపాటి సురేశ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించింది. ఆయన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. టీవీ-9లో ఇన్‌పుట్ ఎడిటర్‌గా పనిచేశారు. జర్నలిస్టు ఉద్యమంలో అత్యంత క్రియాశీలకంగా ఉండే ఆలపాటి సుదీర్ఘకాలం ఏపీయూడబ్ల్యూజే, ఐజేయూల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆయన రచించిన విధ్వంసం పుస్తకాన్ని ప్రతిపక్ష నేతగా చంద్రబాబు అప్పట్లో ఆవిష్కరించారు.

● గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మల్లె ఈశ్వరరావును వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించింది. టీడీపీ బీసీ విభాగం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఎన్టీఆర్ జిల్లా కో ఆర్డినేటర్‌గా, ఏపీ వడ్డెర సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన ఉన్నారు. దీర్ఘకాలంగా పార్టీకి అందించిన సేవలను గుర్తింపుగా ఈ పదవి ఆయన్ను వరించింది. రాష్ట్రవాప్తంగా ఉన్న వడ్డెరల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

● తెనాలికి చెందిన ఎన్నారై డాక్టర్ రవి వేమూరిని ఏపీ నాన్ రెసిడెన్షియల్ తెలుగు సొసైటీ(ఏపీఎన్‌ఆర్‌టీఎస్) ఛైర్మన్ పదవి వరించింది. తెనాలికి చెందిన వేమూరి అభిరామేశ్వరరావు, ఆంధ్రభారతి దంపతుల కుమారుడైన రవి వైద్యరంగంలో విశేష సేవలందిస్తూ అమెరికాలో స్థిరపడ్డారు. 2014 నుంచి 2019 మధ్య కూడా ఆయన ఇదే సొసైటీకి చైర్మన్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆయన చేసిన సేవలకు గుర్తుగానే మరోసారి కూటమి ప్రభుత్వం చైర్మన్ బాధ్యతలను తిరిగి ఆయనకు అప్పగించింది. ప్రవాస తెలుగువ్యవహారాల సలహాదారుడిగా గతంలో రవి పనిచేశారు. రాష్ట్రం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పెట్టుబడుల అవసరం ఎక్కువగానే ఉందని వీటిని సాధించేందుకు కృషి చేస్తానని రవి తెలిపారు.

సన్‌డే



- పెరిగిన ఎండ తీవ్రత
- రోహిణి కార్తెకు ముందే భగభగ

గుంటూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎండ.. ఉక్కపోత మధ్య అడపాదడపా ఈదురుగాలులు.. ఆకాశం మేఘావృతం.. వర్షాలతో ఉపశమనం పొందిన ప్రజలు ఆదివారం పెరిగిన ఉష్ణోగ్రతతో అల్లాడిపోయారు. ఆదివారం గుంటూరు, పల్నాడులో జిల్లావ్యాప్తంగా, బాపట్ల జిల్లాలో పలు మండలాల్లో భానుడు భగభగమని మండాడు. రోహిణీ కార్తెకు 15 రోజుల ముందే ఎండ తీవ్రత పెరిగింది. ఆదివారం నుంచి కృతిక కార్తె ప్రారంభం కావడంతో ఆ ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఉదయం నుంచే భానుడు భగభగలాడటంతో మధ్యాహ్నం వేళ వాతావరణంలో సెగలుగక్కాయి. గుంటూరు జిల్లాలో ఈ వేసవిలో తొలిసారిగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ని దాటాయి. పల్నాడు జిల్లాలో అచ్చంపేట, కారంపూడి, క్రోసూరు, నరసరావుపేటలో 41 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రత నమోదైంది. నాదెండ్ల, అమరావతి, మాచర్లలో 40 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ప్రత్తిపాడు మండలంలో 36.9 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. సోమవారం నుంచి అన్ని మండలాల్లో 43 డిగ్రీలు, మంగళవారం 44 డిగ్రీల సెల్సియస్‌ని దాటి నమోదవుతాయని పేర్కొన్నది.



నరసరావుపేట శివారు కాలనీలో పోలీసుల తనిఖీలు

నరసరావుపేట శివార్లలో

కార్డెన్ సెర్చ్

- 41 బైకులతో పాటు మారణాయుధాలు స్వాధీనం

నరసరావుపేట రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణ శివారులోని ఎస్ఆర్‌కేటీ కాలనీలో డీఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నరసరావుపేట సబ్‌డివిజన్ పరిధిలోని నలుగురు సీఐలు, 14 మంది ఎస్ఐలు, సిబ్బందితో కలిసి ఆదివారం తెల్లవారుజామున 4.30 నుంచి కార్డెన్ సెర్చ్ జరిగింది. పోలీసులు భారీగా మోహరించి ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. సరైన పత్రాలు లేని 41 బైకులు, ఒక కారు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఇక పలువురు ఇళ్ల నుంచి రాడ్లు, కత్తులు పోలీసులు సేకరించారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్పీ ఆదేశాలతో కార్డెన్ సెర్చ్ చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా సంఘవ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు సీఐలు చరణ్, హైమారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



6

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

- విగ్రహావిష్కరణలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

సేవకు ప్రతిరూపం

❖ వైద్య రంగంలో నర్సులది కీలక పాత్ర ❖ నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



సత్తెనపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : వైద్య రంగంలో కీలక మైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకు వచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజు సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని మే 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించే తోడ్పాటును ఈ రోజున గుర్తు చేసుకుంటారు. ప్రజల ఆరో గ్య రక్షణలో నర్సులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక రోగులకు సేవలు అందిస్తారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు ప రచటం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించటం, ఆర్థిక వృద్ధికి మద్దతు వంటి ప్రభావాలను నర్సింగ్ ద్వారా సాధించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ప్రస్తుతం నర్సులు అంటు వ్యాధులు అనే మహమ్మారితో పోరాడటంలో ముందంజలో ఉన్నారు. వారు నాణ్యత, గౌరవప్రదమైన చికిత్స సంరక్షణను రోగులకు అందిస్తారు. కోవిడ్ మహమ్మారి సమయంలో నర్సులు పోషించిన పాత్ర కీలకం. అందించిన సేవలు ప్రపం చ ప్రజలందరికీ తెలుసు. నర్సులు, ఇతర ఆరోగ్య కార్యకర్తలు లేకుండా సార్వత్రిక ఆరోగ్యాన్ని ఆ దేశాలు సాధించ లేవు. అలాగే నర్సులు ఆరోగ్య కార్యకర్తలందరికీ వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం, ముఖ్యంగా వ్యక్తిగత రక్షణ పరికరాలకు అంతరాయం లేకుండా సురక్షితంగా సంరక్షణతోనే ఉంటేనే రోగులకు సేవలు అందించగలరు. ఆస్పత్రిలో చేరిన రోగులకు వారి శారీరక అవసరాలు నిర్వహించటానికి, ఆరోగ్య పరిస్థితు లకు అనుగుణంగా చికిత్స చేయటానికి నర్సులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. నర్సుల దినోత్సవం రోజు నర్సింగ్ విభాగం లో దేశ వ్యాప్తంగా విశేష సేవలు అందించిన నర్సులకు రాష్ట్రపతి, నేషనల్, ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డును అందిస్తారు.

నర్సు వృత్తి ఆవిర్భావానికి ప్రతీక.. నైటింగేల్ పుట్టిన రోజు

ఎస్కే బంగారు పాప
హెడ్ నర్సు, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి



నర్సు వృత్తి ఆవిర్భావానికి వృత్తి గౌరవానికి ప్రతీక ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజు. ఆమె చేసిన త్యాగానికి ఫలితంగా నర్సు వృత్తి అనేది వైద్య రంగానికి వన్నె తెచ్చింది. ప్రపంచంలోని మొత్తం ఆరోగ్య కార్యకర్తల్లో సగానికి పైగా నర్సులు ఉన్నారు. అయినప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా నర్సుల కొరత ఉంది. రోగుల సంరక్షణ, చేసే పని శారీరక, మానసిక సవాలుతో కూడిన వృత్తి.

రోగులకు సేవతో అధిక సంతృప్తి

-ఆదిలక్ష్మి, స్టాఫ్ నర్సు, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి



రోగులకు సేవలు అందించటం అధిక సంతృప్తినిస్తుంది. రోగుల సంరక్షణ, సమర్థవంతమైన సేవలను అందిస్తున్నాం. నర్సు వృత్తి నిస్వార్థమైంది. సమాజంలో నర్సులు పోషించే పాత్ర ఎంతో ముఖ్యమైనది.

పుట్టుక నుంచి జీవితాంతం వరకు..

-జ్యోతి, స్టాఫ్ నర్సు, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి



వైద్యశాలల్లో పని చేసే నర్సుల పాత్ర మనిషి పుట్టుక నుంచి జీవితాంతం వరకు సంరక్షణ, ప్రత్యక్ష రోగి సంరక్ష ణ, కేసు నిర్వహణ ఉంటుంది. జీవితం లో సమయం, శక్తిలో ఎక్కువ భాగా న్ని రోగుల కోసం కేటాయిస్తాము.

మురళీనాయక్‌ది వీరమరణం

◆ యావత్ దేశం ఆయనను గుర్తించుకుంటుంది ◆ మంత్రి అనగాని

రేపల్లె, మే 11 (ఆంధ్రజ్యోతి): భారత సరిహద్దుల్లో దేశరక్షణకోసం ప్రాణాలు తెగించి పోరాటం చేస్తూ వీరమరణం పొందిన మురళీనాయక్ త్యాగం వృథాగా పోదని రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్ళితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ భౌతిక



మురళీనాయక్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

కాయం వద్ద మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారా లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మీబిడ్డ దేశం కోసం ధైర్యసాహసాలతో పోరాటం చేస్తూ మృతిచెందటం బాధాకరమైనా దేశం గర్వించదగ్గ సైనికుడిలా నిలిచిపోతారని తెలిపారు. ప్రభుత్వం అన్నివిధాలా మురళీనాయక్ కుటుంబాన్ని ఆదుకుంటుందని ఈ సందర్భంగా హామీనిచ్చారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, మే 11 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం ఆదివారం నాటికి 513.30 అడుగులు ఉంది. ఇది 137.34 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 1350, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 1350 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

● విగ్రహావిష్కరణలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

అమరావతి, మే 11 (ఆంధ్రజ్యోతి): తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా స్వర్గీయ నందమూరి తారకరామారావు నిలుస్తారని ఎంపీ, టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మండలంలోని ఎండ్రాయి గ్రామంలో నిర్మించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీని ఏర్పాటు చేసి తొమ్మిది నెలల్లో అధికారం చేపట్టిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ ఎస్టీ, మహిళలకు గుర్తింపును తీసుకువచ్చి రాజకీయ చైతన్యాన్ని, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయ రంగానికి నూతన ఒరవడి తీసుకువచ్చి డాక్టర్లు, లాయర్లు, అధ్యాపకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఆదర్శంగా నిలిచారన్నారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలుగు వారి సత్తా చాటిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో సంగం డెయిరీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

డైరెక్టర్ వలివేటి ధర్మారావు, టీడీపీ నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, పఠాన్ నూర్జహాన్, నూతలపాటి రామారావు, కంచర్ల శివరామయ్య, పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు మల్లాది విష్ణు, జాన్‌సైదా, మాజీ సర్పంచ్ జమ్ముల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్కే.. రాజకీయ సన్యాసం ఎప్పుడు

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, మే 11 (ఆంధ్రజ్యోతి) : నాడు పశర్లపాడు తిరునాళ్లకు వస్తుంటే శాంతిభద్రతల నెపంతో రెంటచింతలలో గంటల కొద్ది నిలిపి వేయించావ్.. మా పార్టీ వాళ్ల విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తుంటే అడ్డుతగిలావు. అయినా నేను గ్రామంలోకి వచ్చి ఆలయానికి వెళ్లా.. నన్ను మా పార్టీ నేతలను కార్యకర్తలను ఎంతగా హింసించావో.. జాగ్రత్త.. సినిమా వేరే విధంగా ఉండబోతుంది. వరికపూడిశెల ప్రాజెక్టు తీసుకురాకపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్న మాజీ ఎమ్మెల్యే పీఆర్కే రాజకీయాల నుంచి ఎప్పుడు తప్పుకుంటారో స్పష్టం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు.పశర్లపాడు గ్రామ తిరునాళ్ల సందర్భంగా బ్రహ్మంగారి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం విద్యుత్ ప్రభపై నుంచి ఎమ్మెల్యే ఉద్రేకంగా మాట్లాడారు. మాది మీ లాగా మాట తప్పే వంశం కాదు.. ప్రజల్ని జలగల్లా పీడించలేం.వారి ఉసురుపోసుకోలేం.... కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టలేం..11 నెలల నుంచి మాచర్ల ప్రశాంతంగా ఉంటున్న సమయంలో నీ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం విభజన రాజకీయాలు చేయొద్దని ఎమ్మెల్యే హితవు పలికారు. మహిళల మంగళహారతులతో నుదుట తిలకం దిద్ది ఎమ్మెల్యేను ఆలయంలోకి తోడ్కొని వెళ్లారు..ఈ కార్యక్రమంలో మాజీ డీసీ చైర్మన్ నల్లబిరుదు నరసింహారావు,



పశర్లపాడు తిరునాళ్ల వేదికపై నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

కుర్రి శివారెడ్డి, కాపూరి నాగయ్య,దొండపాటి శివనాగు,నాగార్జున,మాజీ సర్పంచ్ వెంకట నారాయణ,సాగు నీటి సంఘ చైర్మన్ హనుమంతరావు,జమ్మిగుంపుల వెంకటేశ్వరరావు,టీడీపీ మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, ప్రభురాజు,నీలం మల్లయ్య,పోట్ల సతీష్,మాధవరావు,అల్లం బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్యలంకలో పర్యాటకుల సందడి

బాపట్లరూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వపర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న బాపట్ల సూర్యలంక సముద్రతీరానికి పర్యాటకుల రాక పెరిగింది. వేసవికాలం ఎండల తీవ్రత పెరగటం, ఉక్కపోత ఎక్కువగా ఉండటం వలన ప్రజలు ఉపశమనం కోసం సూర్యలంకకు అధిక సంఖ్యలో ఆదివారం తరలివచ్చారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల నుంచి పర్యాటకులు తీరంకు కారులలో వచ్చి కుటుంబసమేతంగా స్నానాలను చేసి ఆనందంగా గడిపారు. చిన్నారులు తీరం ఒడ్డున ఆడుకున్నారు. యువకులు తీరంలో కేరింతలు కొడుతూ స్నానాలు చేశారు. తీరం సమీపంలోని జీడితోటల కింద వనభోజనాలు చేస్తూ ఆనందంగా గడిపారు. పర్యాటకుల రాకపెరగటంతో రూరల్, మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్ళు ముమ్మర గస్తీ నిర్వహించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో తీరం ఒడ్డున వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షలు ముగియటంతో రానున్న రోజుల్లో సూర్యలంకకు మరింతగా పర్యాటకుల రాక పెరిగే అవకాశం ఉంది.



సూర్యలంక తీరంలో స్నానాలు ఆచరిస్తున్న పర్యాటకులు

'జనరల్ బోగీలు'కు ప్రథమ బహుమతి



ప్రథమ బహుమతి అందుకుంటున్న జనరల్ బోగీలు దర్శకుడు గోపరాజు విజయ్

పొన్నూరు టౌన్, మే.11 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ ఉభయ తెలుగురాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటికల పోటీల్లో జనరల్ బోగీలు అనే నాటిక ప్రథమ బహుమతిని అందుకుంది. శనివారం రాత్రి నాటికల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రైలు ప్రమాదాల్లో కుమారుడుని కోల్పోయి, కుమారుడి ఆచూకీ కోసం న్యాయపోరాటం చేసిన మాతృమూర్తి కథాంశంతో సాగిన జనరల్ బోగీలు నాటిక, ఆహూతులతో పాటు న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది. ఈ నాటికకు ప్రథమ బహుమతి లభించగా, దర్శకుడు గోపరాజు విజయ్‌కు బహుమతిని ప్రదానం చేశారు. అసత్యం నాటిక ద్వితీయ బహుమతిని, చిగురుమేఘం నాటిక తృతీయ బహుమతిని అందుకుంది. నాటికల పోటీలను కళాపరిషత్ అధ్యక్షుడు ఎస్ ఆంజనేయులునాయుడు, గౌరవాధ్యక్షుడు ఆకుల సాంబశివరావు పర్యవేక్షించారు.

ఏషియన్ ఉమన్ పవర్ లిఫ్టింగ్‌లో సబీనాకు నాలుగు బంగారు పతకాలు

మంగళగిరి, మే 11, (ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రా డూన్‌లో జరుగుతున్న ఏషియన్ జూనియర్ ఎక్యూప్డ్ ఉమన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున పాల్గొన్న తెనాలి వాసి మంగళగిరి ఫిట్ జోన్ జిమ్‌లో అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ కోచ్ షేక్ సంధాని వద్ద శిక్షణ పొందుతున్న సబీనా 84 కేజీల కేటగిరిలో పాల్గొని నాలుగు బంగారు పతకాలు సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని ఆదివారం తెలిపారు. స్కాట్ 190 కేజీలు, బెంచ్ ప్రెస్ 85 కేజీలు, డెడ్ లిఫ్ట్ 180 కేజీలు, ఓవరాల్ 455 కేజీలు బరువులు ఎత్తి నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించినట్టు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన సబీనాను, కోచ్ సంధానిని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్యన్ వంశీకృష్ణ, సౌత్ ఇండియా, ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, అధ్యక్షులు గంటా వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు మద్ది ప్రభాకర్, మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, గుంటూరు మేయర్ కే రవీంద్ర, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, పలువురు ప్రముఖులు అభినందించినట్టు తెలిపారు.



షేక్ సబీనా

కృష్ణానదిలో మునిగి వ్యక్తి మృతి

కొల్లిపర, మే 11 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదిలో స్నానానికి దిగి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం తెనాలి చెంచుపేటకు చెందిన షేక్ బాజీ (25) తన కుటుంబ సభ్యులు పది మందితో కలిసి ఆదివారం సరదాగా కొల్లిపర సమీపంలోని కృష్ణానదికి వచ్చారు. మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం షేక్ బాజీ నదిలో ఈత వేయటానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి పోయాడు. కుటుంబ సభ్యులు తహసీల్దార్ సిద్ధార్థకు, ఎస్ఐ కోటేశ్వరరావుకు సమాచారాన్ని అందజేశారు. తహసీల్దార్ సిద్ధార్థ, ఎస్ఐ కోటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బాజీ మృతదేహం లభ్యం కావటంతో ఎస్ఐ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు బాజీకి వివాహం అయ్యి రెండు సంవత్సరాలు కావస్తుంది.



షేక్ బాజీ (ఫైల్‌ఫొటో)

పురుగుమందు తాగి వ్యక్తి మృతి

బాపట్లరూరల్, మే11 (ఆంధ్రజ్యోతి) : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వెదుళ్ళపల్లి ఎస్ఐ భాగ్యరాజ్ తెలిపిన వివరాల ప్రకారం వెదుళ్ళపల్లి గవినివారిపాలెం రోడ్డులో కుందేరువాగు సమీపంలోని ప్రహరీ గోడ వద్ద ఓ వ్యక్తి మృతదేహం లభ్యమవ్వటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి ఎస్ఐ భాగ్యరాజ్ వెదుళ్ళపల్లి వీఆర్వోతో కలిసి మృతదేహాన్ని పరిశీలించటం జరిగింది. మృతదేహం పక్కనే పురుగుల మందు బాటిల్ ఉన్నది. మృతుడు బాపట్ల మండలం ధరివాదకొత్తపాలెంకు చెందిన భోగిరెడ్డి శేషరెడ్డి (44)గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియావైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న వెదుళ్ళపల్లి ఎస్ఐ భాగ్యరాజ్

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	133, 142, 153
చికెన్ విత్ స్కిన్(కిలో)	254.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	264.00

పోలవరం, అమరావతిని పూర్తిచేయడమే సీఎం లక్ష్యం

టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి

నరసరావుపేట టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): పోలవరం, అమరావతిని పూర్తిచేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత పాలకుల పాపాలు సరిచేస్తూనే చంద్రబాబు ప్రజల కోసం శ్రమిస్తున్నారని అన్నారు. మరలా జగనమోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చి ఉంటే ప్రజల ఆస్తులు, భూములు కోల్పోయేవారన్నారు. కష్టాలు, సమస్యలు ఉన్నప్పటికి వాటిని అధిగమిస్తూనే ప్రభుత్వ పథకాలు, విధానాలపై వివిధ శాఖల అధికారులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. నెలరోజుల వ్యవధిలోనే కొత్త రేషన్ కార్డులు, అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, పథకాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించబోతుందన్నారు.



కొమ్మాలపాటి శ్రీధర్



ఉద్యోగావకాశాలు

➡ గుంటూరు సిటీలోని క్లాసికల్ ఫ్రేమ్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గరల్స్ కావలెను. జీతం : 10 వేలు, Age: 20 to 35, Q: 10th, సంప్ర॥ 96038 17166.
AJG-210748

➡ Wanted : Faculty : AKSHARA (E.M) HIGH SCHOOL, Challagundla (V), Nekarikallu (M), Pre-Primary School Level : Mother Teachers (Only Ladies), Primary School Level : 1st to 5th (All Subjects) (Only Ladies), High School Level : 6th to 10th (All Subjects), Spoken English Teacher, P.E.T, Front Office : Computer Operator - DTP, Udise plus work and also wanted Principal. Cont : 95029 22661, 7730077033.
AJG-239009

అమ్మకము

➡ గుంటూరు : నాగార్జున యూనివర్సిటీ ఎదురు జైన్ టెంపుల్ వెనుక 630 చ॥గ॥ ప్లాట్ తూర్పు ఫేస్ అమ్మకమునకు కలదు. సంప్రదించవలసిన నెంబర్ : 9912222914
AJG-239151

ఇల్లు అమ్మకము

➡ పొన్నూరు రోడ్ పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీటర్ల దూరంలో తూర్పు ఫేస్ గల 272 చ॥గ॥ల 2 అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. అద్దె 45,000 వచ్చును. ఇంటి ముందు 100 అ॥ల రోడ్ వుంది. సంప్ర॥ 63027 27534.
AJG-238965

EDUCATION

➡ నర్సింగ్ (Girls), MLT, వెటర్నరీ, అగ్రికల్చర్, ఫిజియోథెరపీ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. బాల బాలికలు హాస్టల్ వసతి కలదు. M.S.M. College, Guntur. 73867 06839, 77804 94333
RK-2221

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235081

ఆయుర్వేదం

➡ బొల్లి, సోరియాసిస్, తెల్లమచ్చలు, కీళ్ళ నొప్పులు, మోకాళ్ళనొప్పులు, నడుం నొప్పి, థైరాయిడ్‌లకు ఎటువంటి పత్యంలేని అద్భుతమైన చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. Ph : 96030 55647
SAAA-906

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	98852 71281
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్



గుంటూరు : గౌరీశంకర్	రేపల్లె : రాజ్యలక్ష్మీ
గుంటూరు : హరిహరమహల్	చీరాల : సురేష్‌మహల్
గుంటూరు : ఫోనిక్స్‌మాల్ (మైత్రి)	మంగళగిరి : ఊర్వశి
గుంటూరు : సినీప్రైమ్	ఉండవల్లి : రామకృష్ణ
తెనాలి : సంగమేశ్వర	పొన్నూరు : సుబ్బరాయ
ఒంగోలు : గోరంట్ల సినిమాస్	బాపట్ల : శ్రీనివాస
ఒంగోలు : రవిప్రియమాల్	సత్తెనపల్లి : శ్రీనివాస
నరసరావుపేట: గీతామల్టీప్లెక్స్	వినుకొండ : కీర్తిడీలక్స్
నరసరావుపేట: ఈశ్వరమహల్	మాచర్ల : వెంకటేశ్వర
చిలకలూరిపేట : కె.ఆర్.కాంప్లెక్స్	అద్దంకి : మినిVNS
	చీమకుర్తి : K3Kసినిమా

Geetha Film Distributors release

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మే 22, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలమ్ తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068762019030	సుమిత్ర గురువగల్
068762019041	షకీల్ ఖుర్ మహమ్మద్ హుస్సేన్
శాఖ పేరు: ఆముదాలవలస	
735962000376	మంగిశెట్టి రాంబాబు
శాఖ పేరు: అనంతపురం- బళ్లారి రోడ్	
460462000224	కె రాధమ్మ
శాఖ పేరు: అనంతపురం- రాంనగర్	
355162003804	కొండ్రెడ్డి రమణా రెడ్డి
355162003809	దూదేకుల అల్లి పీరా
శాఖ పేరు: అనపర్తి	
067762014494	తెటలి శ్రీనివాస రెడ్డి
067705017323	ముత్తాబత్తుల కుమారి
067705016007	నాగిరెడ్డి ద్వారంపూడి
067762017358	విద్యా సాగర్ తిరగతి
శాఖ పేరు: బాపులపాడు- హనుమాన్ జంక్షన్	
412862003126	ముడి వెంకట లీలా కృష్ణ
శాఖ పేరు: కడప	
067462014191	షేక్ మస్తాన్
శాఖ పేరు: డోన్	
794962000071	అర్లగుంట్ల విజయ్ కుమార్
శాఖ పేరు: గుంతకల్	
067162015995	దాసరి నాగరాజు
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179762006434	సూరేపల్లి కొండ
179762006426	రాయల నాగేశ్వరావు
శాఖ పేరు: కందుకూరు	
069762020631	మద్దులూరి కోటేశ్వరరావు
069762021455	మద్దులూరి కోటేశ్వరరావు
శాఖ పేరు: కరివెన	
752462000664	పి మదనసాహెబ్
శాఖ పేరు: కావలి	
069362013508	సుందర రామి రెడ్డి కోట
శాఖ పేరు: కొవ్వూరు	
378762001153	రీసు పావని ప్రియా రమ్య
శాఖ పేరు: కర్నూలు	
027962019129	కురువ మధు శేఖర్

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: నందలూరు	
177505000730	గండికోట గంగాదేవి
శాఖ పేరు: నంద్యాల	
068862014393	షేక్ కరీమ్
068862014841	అనుపూరి వేదవతి
శాఖ పేరు: నర్సీపట్నం	
400262000705	దొంగబంటి రాంబాబు
శాఖ పేరు: ఒంగోలు	
131362009219	మిత్తసాల యేసుబు
శాఖ పేరు: పార్వతీపురం	
070162016333	ములగాన సరోజిని
శాఖ పేరు: పెద్ద టేకూరు	
285705000899	వాయకటి నాగరాజు
శాఖ పేరు: పోరంకి	
236862001737	శ్రీరమనేని మహాలక్ష్మి
236862002122	మోటూరి వెంకట హేమంత్
శాఖ పేరు: పుల్లంపేట	
204662000606	నల్లిపి మంజుల
204662000607	నల్లిపి మంజుల
శాఖ పేరు: పుట్టపర్తి	
130662008002	సాయి ప్రభు పెళ్లక్క
శాఖ పేరు: రాజమండ్రి- దానవాయిపేట	
118562004772	మామిడి వీర వెంకట రామ జ్యోతిర్మయి
శాఖ పేరు: రాజంపేట	
067662011488	తిప్పన హరిప్రసాద్
067662011348	పెదికొండల లక్ష్మమ్మ
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362016146	పెమ్మనబోయిన గోపాలకృష్ణ
శాఖ పేరు: తాడిపత్రి	
130562007773	షేక్ మొహమ్మద్ రఫీ
130562007783	గంగిరెడ్డి గారి ప్రతాపరెడ్డి
శాఖ పేరు: తిరువూరు	
395962001885	షేక్ ఫాతిమా
395962002106	షేక్ ఫాతిమా
శాఖ పేరు: తుని	
197962012946	టివి సూర్యచక్రం
శాఖ పేరు: విశాఖపట్నం- అచ్యుతాపురం	
421062000792	వెంకట వినోద్ కుమార్ వేగి
శాఖ పేరు: విశాఖపట్నం-కూర్మనపాలెం	
437962000946	వజ్రజ్యోతి సాహూ
శాఖ పేరు: విస్సన్నపేట	

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
460062000137	మట్టా సత్యనారాయణ
శాఖ పేరు: [illegible]	
307205002334	రొప్ప రాజు
307262002601	ఇంజరాపు శ్రీను
307262002046	బొల్లు లోవరాజు
శాఖ పేరు: ఉయ్యూరు- ఆంధ్రప్రదేశ్	
375962002390	మహమ్మద్ హుసేన్ బాషా
శాఖ పేరు: యర్రగుంట్ల	
131062006972	వానర్స గాయత్రి
శాఖ పేరు: బెంగళూరు- బత్తరహళ్లి	
369862002353	అల్లూరి రాజేష్
369862002344	అల్లూరి రాజేష్
శాఖ పేరు: భువనగిరి	
380162005165	మేడబోయిన రాజు
శాఖ పేరు: చెన్నై- [illegible]	
365862000441	సోడా హరీష్
శాఖ పేరు: చౌటుప్పల్	
756262000732	చొప్పరి సాయి కుమార్
756262000790	చొప్పరి సాయి కుమార్
శాఖ పేరు: గద్వాల్	
092062015479	కె నరేష్
శాఖ పేరు: కోటనూరువారిపల్లె	
222262001735	గుడిసె నారాయణమ్మ
శాఖ పేరు: కోరుట్ల	
775562000419	గూట్ల లక్ష్మీ
శాఖ పేరు: కొత్తూరు	
760862001054	సబల కుమార్
శాఖ పేరు: పరకాల	
749262002924	చెలిక శోభన్ బాబు
శాఖ పేరు: పూణే- అపూర్వ నాగర్ దాస్ రోడ్	
187862002633	వేలూరి జనార్దన్ రెడ్డి
శాఖ పేరు: సత్తుపల్లి	
792562000120	మరివాడ సూర్యనారాయణ
శాఖ పేరు: షాద్‌నగర్	
144762002378	వివేక్ కుమార్
శాఖ పేరు: సిద్దిపేట	
069162020934	జనని స్వామి
069162023364	నీల యాదగిరి
శాఖ పేరు: తాండూరు	
379862007141	పాతం వెంకటేశం
శాఖ పేరు: వరంగల్- జేపీఎన్ రోడ్	
092262008619	నల్లివెల శివకుమార్
శాఖ పేరు: జహీరాబాద్	
083662016526	పరిమాల వసంతరావు

తేది : 12.05.2025
ప్రదేశం: అనంతపురం, అనకాపల్లి, అన్నమయ్య, కాకినాడ, తూర్పు గోదావరి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, విశాఖపట్నం, వై.ఎస్.ఆర్, వరంగల్, తాండూర్ (రంగారెడ్డి జిల్లా), సిద్దిపేట, ప్రకాశం, నల్గొండ, నెల్లూరు, మహబూబ్‌నగర్, కోరుట్ల, ఆత్మకూర్, చిత్తూరు

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు హాజరుకావాలి

బెల్లంకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరుకావాలని తహసీల్దార్ అశ్రిపున్నీసా బేగం పేర్కొన్నారు. మండలానికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే అర్జీలను స్వీకరించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

దాడి కేసు హత్య కేసుగా మార్పు

● రూరల్ సీఐ నఫీజ్‌బాషా

మాచర్ల రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మరణించడంతో దాడి సమయంలో నమోదైన కేసును హత్య కేసుగా మార్చినట్లు మాచర్ల రూరల్ సీఐ నఫీజ్‌బాషా తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పశువేములకు చెందిన బెజవాడ రమేష్‌పై గతేడాది డిసెంబరు 16వ తేదీన పొలం విషయంలో జరిగిన ఘర్షణలో అతని మామ పల్లా హరిశ్చంద్ర, అత్త నిర్మలమ్మ, బావమరిది మురళి, భార్య బెజవాడ అశ్వినిలు గొడ్డళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లిన రమేష్ విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించాడన్నారు. దీంతో దాడి సమయంలో నమోదు చేసిన 326 కేసును 302 హత్యకేసుగా మార్పు చేసినట్లు సీఐ నఫీజ్‌బాషా చెప్పారు.

రూ.2లక్షల నగలు అపహరణ

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని లేమల్లె గ్రామంలో యడ్లపల్లి పార్వతి ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు పగుల గొట్టి రూ.2లక్షల విలువైన బంగారు, వెండి నగలను అపహరించారు. పార్వతీ గత గురువారం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లింది. ఆదివారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చి చూడగా తలుపులు పగులగొట్టి, బీరువా తెరిచి ఉండటంతో అనుమానంతో తను భద్రపరుచుకున్న నగలు పరిశీలించగా అవి అపహరణకు గురైనట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఎస్ఐ రాజశేఖర్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేవాలయ రహదారి నిర్మాణానికి రూ.15 లక్షల విరాళం

● నేడు భూమిపూజ

క్రోసూరు, మే 11(ఆంధ్రజ్యోతి): క్రోసూరులోని కొండమీద నెలకొని ఉన్న స్వయంభు నరసింహస్వామి దేవాలయానికి చేరుకొనేందుకు రహదారి నిర్మాణానికి గ్రామానికి చెందిన కేదారి సోదరులు రూ.15 లక్షలు విరాళం ఇస్తున్నట్టు ప్రకటించారు. మూడు వందల మీటర్ల పొడుగు, 15 అడుగులు వెడల్పున ఈ రహదారి నిర్మించనున్నట్టు కేదారి సోదరుల్లో ఒకరైన చంద్రశేఖర్ తెలియజేశారు. సత్తెనపల్లి - క్రోసూరు ప్రధాన రహదారి నుంచి కొండ మీద ఉన్న నరసింహస్వామి దేవాలయ రహదారిలో కొత్తగా నిర్మించే రహదారిని కలపనున్నారు. దీనికి సంబంధించి సోమవారం జరుగనున్న భూమి పూజా కార్యక్రమానికి తాళ్లాయపాలెం శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హాజరు కానున్నట్టు చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ నిర్మాణం పూర్తయితే కొండ మీద దేవాలయానికి భక్తులు సులువుగా చేరుకొనేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలియజేశారు.


ముమ్మరంగా వాహన తనిఖీలు

దుర్గి, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలపరిదిలోని పోలేపల్లి అడ్డరోడ్డు వద్ద ఆదివారం దుర్గి ఎస్ఐ సుధీర్‌కుమార్ వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. వాహనాలిస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమో దు చేస్తామన్నారు. అధిక లోడుతో వాహనాలు నడిపినా, అధిక శబ్దాలతో వాహనాలు నడిపినా లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు తమ వెంట తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

నేడు నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మాచర్ల రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీవీఎస్ గార్డెన్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బందెల కిరణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ వేదికకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కలెక్టర్ అరుణ్ బాబు, గురజాల ఆర్డీవో మురళీకృష్ణతోపాటు జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా దేవతా మూర్తుల ప్రతిష్ఠ


ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం

దాచేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : దాచేపల్లి నగర పంచాయతీ, నారాయణపురంలో పాత రామాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. శ్రీలక్ష్మీ గణపతి, శ్రీచక్ర సహిత కామాక్షి సమేత భీమేశ్వర స్వామి, శ్రీసుబ్రహ్మణ్య నూతన జీవ ధ్వజ యంత్ర బింబ ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. రుత్వికులు, ఐదు రోజులుగా మహా శాంతి హోమం, పౌష్టిక హోమం, మహా పూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకామాక్షి సమేత భీమేశ్వర స్వామి శాంతి కల్యాణం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన కార్యక్రమానికి 10వేల మందికి పైగా భక్తులు హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అభివృద్ధికి నోచుకోని శివారు కాలనీలు

- మౌలిక వసతుల లేమితో ప్రజల ఇక్కట్లు
- 30 సంవత్సరాలు గడుస్తున్నా మారని తీరు
- అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న ప్రజలు


కంపచెట్లతో కుచించుకుపోయిన కొత్తపల్లి జంక్షన్ ఇందిరమ్మ కాలనీ


రోడ్లు, సైడు డ్రెయిన్లు లేని కోడెల శివప్రసాదరావు కాలనీ

మాచర్లటౌన్, మే 11(ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో శివారు కాలనీలు మూడు దశాబ్దాలు గడిచినా అభివృద్ధికి నోచుకోలేదు. పాలకులు కనీస అవసరాలైన మంచినీరు, విద్యుత్, అంతర్గత రోడ్లు, డ్రెయిన్స్‌పై దృష్టి సారించకపోవడం శోచనీయం. కూలీ నాలీ పనులు చేసే వారు, రెక్కాడితే డొక్కాడని పేదలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు ఆ కాలనీల్లో నివాసముంటున్నారు. కాలనీలు ఏర్పడి సుమారు 30 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ కనీస అవసరాలు తీర్చకపోవడంతో ఆ కాలనీల్లో నివసించే పేదలు నానా ఇక్కట్లు పడుతున్నారు. తేరాల రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు కాలనీ, కళాకారుల కాలనీ, టీచర్స్ కాలనీ, కొత్తపల్లి జంక్షన్‌లోని ఇందిరమ్మ కాలనీలలో నివాసితులు చీకటి పడితే బిక్కు బిక్కుమంటూ జీవితాలు గడపాల్సిన దుస్థితి నెలకొంది. కంపచెట్లు, పాములు సంచరిస్తుండడంతో వృద్ధులు, చిన్నారులు నానాయాతన పడుతున్నారు.

మూడు దశాబ్దాలు గడుస్తున్నా..

పట్టణంలోని తేరాల రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు కాలనీలో సుమారు 30 సంవత్సరాలు క్రితం పేదలు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. అప్పటి మున్సిపల్ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు నిరుపేదలను గుర్తించి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లబ్ధిదారులకు సుమారు 1000 మందికి పైగా అక్కడ నివాసం ఉండేందుకు అవకాశం కల్పించారు. ఆ తదుపరి ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి హయాంలో నివాసముంటున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేశారు. తర్వాత ఇంత వరకు ఆ కాలనీ వైపు కన్నెత్తి చూసిన నాయకుడు లేడంటే అతిశయోక్తి లేదు. ఆ కాలనీ గుండా తేరాల వెళ్లే రోడ్డు కేసీపీ సంస్థ వాహనాలు నడపడం వల్ల నిత్యం దుమ్మూధూళితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆ రహదారిని సీసీ రోడ్డుగా మార్చాలని ఆ కాలనీ ప్రజలు కోరుతున్నా ఇంతవరకు ఆ ఊసే లేదు.

కళాకారుల కాలనీలో...

కళాకారుల కాలనీలో సుమారు 10 ఏళ్ల క్రితం కళాకారులు సుమారు 500 మంది దాకా ఎరుకల కాలనీకి పైభాగాన గృహాలు ఏర్పాటు చేసుకున్నారు. అసలే అటవీ భూములకు ఆనుకొని ఉన్న ఆ కాలనీకి రక్షణ అంతంతమాత్రమే. విద్యుత్ పోల్స్, వీధి దీపాలు, నీటి వసతి లేక తంటాలు పడుతున్నారు. గత టీడీపీ హయాంలో రెండు వీధులకు సీసీ రోడ్లు మాత్రమే వేశారు. ఆ తదుపరి ఇంతవరకు ఆ కాలనీ అభివృద్ధికి సహకరించిన వారు లేరు. అలాగే కోడెల శివప్రసాదరావు కాలనీ, శెరిన్ కాలనీ మధ్యలో ఉన్న టీచర్స్‌కాలనీ కూడా ఇదే స్థితి నెలకొని ఉంది.

చిట్టడవిని తలపిస్తున్న ఇందిరమ్మ కాలనీ..

కొత్తపల్లి జంక్షన్ సమీపంలో సుమారు 10 ఎకరాల్లో 20 ఏళ్ల క్రితం పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. ఆ తరువాత సగం మంది లబ్ధిదారులు హౌసింగ్ స్కీం కింద ఇళ్లు కూడా నిర్మాణం చేపట్టారు. మౌలిక వసతులైన సీసీ రోడ్లు, డ్రెయిన్స్, మంచినీటి సదుపాయం లేక నివాసితులు సమీప పొలాల్లోని వ్యవసాయ బోర్ల వద్ద నీటిని తెచ్చుకునే దుస్థితి నెలకొంది. దీనికి తోడు కంపచెట్లు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. పురపాలక సంఘం, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి తమ సమస్యలు పరిష్కరించాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.

మా మొర ఆలకించండి మహాప్రభో..



- మహంకాళి శ్రీనివాసరావు, ఇందిరమ్మ కాలనీ, కొత్తపల్లి జంక్షన్

ఏరోజు కారోజు పనిచేసుకొని జీవనం సాగిస్తున్న మాకు ఈ ఇందిరమ్మ కాలనీలో అప్పటి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది. ఆ తరువాత ప్రభుత్వ గృహ నిర్మాణ సంస్థ ద్వారా మంజూరైన నిధు ల ద్వారా ఇళ్లు కట్టుకున్నాం. ఈ కాలనీలో 20 ఏళ్లు గడుస్తున్నా మౌలిక వసతులు అందుబాటులోకి రా లేదు. ముళ్ల చెట్లు పెరిగిపోయి అంత ర్గత రహదారులు మూసుకుపోయాయి. తాగునీరు లేక సమీప పొలాల్లో రైతుల దయాదాక్షిణ్యాల మీద నీరు తెచ్చుకొని తాగుతున్నాం. ఇప్పటికైనా పాలకులు మాపై దయ చూపాలని వేడుకుంటున్నాం.

ఎవరూ మాపై కనికరం చూపడం లేదు



- అల్లి జ్యోతి, టీచర్స్ కాలనీ

పేదలమైన మేము అప్పో సొప్పో చేసి ఇళ్లు నిర్మాణం చేసుకున్నాం. ఇక్కడ నివాసముండాలంటే మౌలిక వసతులు లేవు. మురుగునీరు ప్రవహించదు. రోడ్లు లేవు. వీధి దీపాలు అంతంతమాత్రమే. రాత్రి వేళల్లో విషసర్పాలు, మండ్రగబ్బలు సంచరిస్తున్నాయి. నానా యాతన పడుతున్నాం. పాలకులు కనికరం చూపి మౌలిక వసతులు కల్పించాలి.

పాలకుల వివక్షతో..



- కర్రా కాంతమ్మ, కోడెల శివప్రసాదరావు కాలనీ

మా కాలనీ ఏర్పడి 30 సంవత్సరాలు అవుతున్నా టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఇళ్ల పట్టాలు మంజూ రు, ఒకట్రెండు సీసీ రోడ్లు, ఒక బోరు ఏర్పాటు చేశా రు. ఆ తరువాత వచ్చిన పాలకులు మా కాలనీపై వివక్ష చూపడం వల్ల అభివృద్ధికి నోచుకోలేకపో యాం. నివాసితులందరూ శ్రమ జీవులే. పగలంతా పనిచేసుకొని సాయంత్రానికి ఇంటికి చేరితే మంచినీరు లేక చీకట్లో రహదారులు కనపడక, వీధి దీపా లు లేక ఇక్కట్లు పడుతున్నాం. దీనికితోడు తేరాల రోడ్డులో తిరుగుతున్న వాహనాల నుంచి వస్తున్న దుమ్ము ధూళి మాకు ఇబ్బందిగా ఉంది. పాలకులు స్పందించి సీసీ రోడ్లు, డ్రెయిన్స్ వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.

భక్తి శ్రద్ధలతో విగ్రహాల, ధ్వజస్తంభాల ప్రతిష్ఠ


● వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. కిక్కిరిసిన గణపవరం


ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ లావు


ప్రతిష్ఠించిన ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

రాజుపాలెం, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరం ఆదివారం జై శ్రీరామ్, ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగింది. గణపవరంలో కొలువై 200 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీపంచపట్టాభి స్వామి, శ్రీరామలింగేశ్వర స్వామి, గ్రామ దేవతలు పోలేరమ్మపోతురాజు స్వామి ఆలయాల పునర్నిర్మాణానికి 2017లో సంకల్పించి ఆదివారం గ్రామ పెద్దలు, యువత భక్తి శ్రద్ధలతో విగ్రహాల, ధ్వజస్తంభాల ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించారు. అన్ని ఆలయాల విగ్రహాల, ధ్వజస్తంభాల ప్రతిష్ఠా మహోత్సవం ఒకేరోజు ఏర్పాటు చేయటంతో గ్రామం మొత్తం భక్తులతో నిండిపోయింది. వైభవంగా జరుగుతున్న విగ్రహాల, ధ్వజస్తంభాల ప్రతిష్ఠా కార్యక్రమానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు హాజరయ్యారు. నూతనంగా నిర్మించిన ఆలయాల్లో, ధ్వజస్తంభాల వద్ద ఎంపీ లావు ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా నిర్మించిన ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఎక్కువ మంది భక్తులు ధ్వజస్తంభాల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. విగ్రహాల, ధ్వజస్తంభాల ప్రతిష్ఠా మహోత్సవంను వేద పండితులు కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమ చేతుల అమరిక


పిడుగురాళ్ల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమ చేతులను అందజేస్తున్న క్లబ్ సభ్యులు, వైద్యులు తదితరులు

పిడుగురాళ్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల రోటరీక్లబ్ ఆఫ్ లైమ్‌సిటీ ఆధ్వర్యంలో చేతులు కోల్పోయిన వారికి ఆదివారం కృత్రిమ చేతులను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళగిరి రోటరీక్లబ్, ఎలెన్ ఫౌండేషన్ (యూఎస్ఏ) వారి సహకారంతో గ్లోబల్ అంబాసిడర్ కేవీ మోహన్ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన 45 మందికి కృత్రిమ చేతులను అందజేశారు. కొందరికి ఒకచేయి, మరికొందరికి రెండు చేతులకు కృత్రిమ చేతులను అమర్చారు. రాజస్థాన్ నుంచి వీరేంద్ర సింగ్, బెంగళూరు నుంచి సుకన్య, టెక్నీషియన్లు మల్లేష్, వెంకటేష్‌లు వైద్యశిబిరంలో పాల్గొన్నారు. పిడుగురాళ్ల రోటరీక్లబ్ అధ్యక్షుడు గుండా అశోక్‌బాబు, డాక్టర్ పంగులూరి విష్ణుబాబు, నీరుమళ్ల రాజేష్, డాక్టర్ గుర్రం కృష్ణకాంత్, కోట రమేష్, గర్రె సుబ్రహ్మణ్యం, జుజ్జూరి మురళీ, పసుమర్తి రమేష్, ముత్తారెడ్డి, గంధం హరికృష్ణ, గుండా శ్రీను, కాకుమాను శ్రీను, వంకాయల గోపి, భవనాశి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

నా పనులు నేను చేసుకుంటా : శివానంద్

రెండేళ్ల క్రితం జరిగిన విద్యుత్ ప్రమాదంలో నా రెండు చేతులు పోగొట్టుకున్నాను. ఆ తరువాత ఎన్నో ఆస్పత్రులు, దాతలను ఆశ్రయించినప్పటికీ సరైన ఫలితం లేదని తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి పట్టణానికి చెందిన శివానంద్ పేర్కొన్నాడు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పిడుగురాళ్లలో కృత్రిమ చేతుల అమరిక ఉందని తెలిసి ఇక్కడికి వచ్చాను. రోటరీ క్లబ్ సభ్యులు, వైద్యులు నాకు రెండు చేతులకు కృత్రిమ చేతులు అమర్చారు. ఇక నా పనులు నేను చేసుకోగలుగుతాను.

వైద్యశిబిరంలో 1120 మందికి కంటి పరీక్షలు

దాచేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి నగర పంచాయతీలోని నారాయణపురంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 750 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరం ఉన్నట్టుగా వైద్యులు నిర్ధారించారు. ఆదివారం మదర్స్‌డే సందర్భంగా ది మదర్ స్వచ్ఛంద సేవాసంస్థ, గుంటూరు శంకర్ కంటి వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 1120 మంది హాజరు కాగా 750 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమైనట్టుగా వైద్యులు నిర్ధారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు వైవీవీ ప్రసాదు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయటం ద్వారా ప్రజలను ఆదుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో మదర్ స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు నాగెండ్ల సుమతీరత్నం, నాగెండ్ల ఏసయ్య తదితరులు హాజరయ్యారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం : సీఐటీయూ నేత మహేష్

మాచర్లటౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల మహేష్ అన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆశావర్కర్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో జరుగుతున్న సమ్మె ద్వారా కార్మికవర్గ శక్తిని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

మురళీనాయక్‌ను దేశం మరువదు

● టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుబాబు

మాచర్లటౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): భారతమాత ముద్దుబిడ్డ మరళీనాయక్‌ను దేశం మరువదని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన జవాన్ ఎం మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మంగరాజు మృతి పార్టీకి తీరని లోటు

బెల్లంకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి) : మంగరాజు మృతి పార్టీకి తీరని లోటు అని నరసరావుపేట పార్లమెంట్ కమిటీ కార్యదర్శి తమ్మిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డిపాలెంలో మంగరాజు మృతదేహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. గుండెపోటుతో మంగరాజు మృతి చెందటం ఎంతో బాధాకరమన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన మంగరాజు తెలుగుదేశం పార్టీ కోసం చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో వేముల శ్రీరామకృష్ణ, చెంచయ్య, నాగరాజు, లక్ష్మీనారాయణ, గురవయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరలు పంపిణీ


పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

బెల్లంకొండ, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని చంద్రాజుపాలెంలో ఆదివారం మదర్స్ డే సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్టు ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ జిల్లా సెక్రటరీ కొడవటి బాబూరావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు చీరలు పంపిణీ చేశామని తెలిపారు. పేదలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొడవటి దయానందం, సాగర్ బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవం

దుర్గి, మే 11 (ఆంధ్రజ్యోతి): దుర్గి శివారులోని బుగ్గవాగు వద్ద ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షిక వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు జరిపారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అనంతరం భారీ అన్న సంతర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సింగరుట్ల శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం


ప్రత్యేక అలంకరణలో సింగరుట్ల శ్రీలక్ష్మీ నరసింహస్వామి

కారంపూడి, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పేటసన్నిగండ్ల పరిధి లో గల సింగరుట్లలో స్వయంభుగా వెలిసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. దేవస్థానంలో హోమాలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణం వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో హోమం

మాచవరం, మే 11 (ఆంధ్రజ్యోతి): మాచవరంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హోమ గుండాలు, అభిషేకాలు నిర్వహించారు. సోమవారం స్వామి కల్యాణాన్ని నిర్వహించేందుకు దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్టు దేవాలయ కమిటీ వారు తెలిపారు.

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

అన్నదాత సుఖీభవ పథకం త్వరలో అమలు

● ఎమ్మెల్యే జూలకంటి

రెంటచింతల, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు రైతన్నలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని మల్లవరంలో పర్యటించి ఓ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు కౌలు రైతులతో సహా ఈ పథకం వర్తిస్తుందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా మోసపూరిత ప్రచారాలు చేయడం లేదన్నారు. రెంటచింతల మండలంలో ఇప్పటి వరకు 9511 మంది అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులుగా గుర్తించారన్నారు. ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే రేషన్ కార్డులకు సంబంధించి వాట్సాప్ గవర్నెస్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ భానునాయక్, కొండా నాయక్, బాలయ్య, యర్రయ్య, ప్రభురాజు యాదవ్, గొట్టం శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సుమంత్‌రెడ్డి, రాయపరెడ్డి, రామకృష్ణ, శౌరెడ్డి, లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సెల్ కమిటీ పట్టణ అధ్యక్షుడిగా రామకృష్ణ


వల్లెపు రామకృష్ణ

పిడుగురాళ్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణ బీసీ సెల్ నూతన కమిటీ అధ్య క్షుడిగా వల్లెపు రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా జాజం రంగారావు, నడికోట సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా కేపీ వెంకయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు, చీరాల వెంకటేశ్వర్లు, మైలపల్లి శంకరరావు, కొండిపర్తి శ్రీనివాసరావు, మేకల ఆంజనేయులు, దూదేకుల సిలార్, జల్లబోయిన కృష్ణలను ఎన్నుకున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను తెలిపారు. నూతన కమిటీని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు సాయినిఖిల్, ఏఎంసీ చైర్మన్ తురకా వీరస్వామి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, ముప్పన వెంకటేశ్వర్లు, వేముల ఆంజనేయులు, దేవళ్ల రాంబాబు, జమ్మిశెట్టి రామకృష్ణ, కంచపు గంగరాజు, బిజిలి వెంకట్రావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


2009-2010 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

కారంపూడి, మే 11 (ఆంధ్రజ్యోతి): కారంపూడి పట్టణంలోని బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 2009-2010 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ బ్యాచ్‌కు చెందిన తోడేటి వెంకటేశ్వర్లు దివ్యాంగుడు కావడంతో పూర్వ విద్యార్థులు మూడు చక్రాల బండిని అందించారు. అలాగే ఇటీవల వచ్చిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 590 మార్కులు సాధించిన కోనేటి కావ్యశ్రీకి రూ.5 వేల నగదును అందించారు. అనంతరం ఆనాటి గురువులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు అన్నారు.

ఆర్‌సీఎం స్కూల్లో కంటి వైద్యశిబిరం


నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పారిశ్రామిక వేత్త కోటేశ్వరరావు, డాక్టర్ రాజు, రమేష్ తదితరులు

పెదకూరపాడు, మే 11 (ఆంధ్రజ్యోతి) : మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని తన మాతృ మూర్తి రుణం తీర్చుకొనేందుకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలు స్తున్న వ్యక్తి డాక్టర్ కేఎల్ రాజు అని ప్రముఖ పారిశ్రామిక వేత్త సామినేని కోటేశ్వరరావు అన్నారు. స్వర్గీయ కొమరాబత్తిన రోజమ్మ(టీచర్), కార్యంశెట్టి జయరావుల జ్ఞాపకార్థం వారి కుమారుడు, యూనియన్ బ్యాంకు విశ్రాంత జనరల్ మేనేజర్ డాక్టర్ కేఎల్ రాజు నేతృత్వంలో పెదకూరపాడు ఆర్‌సీఎం స్కూల్ ప్రాంగణంలో కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పారిశ్రామిక వేత్త కోటేశ్వరరావుతో కలసి డాక్టర్ రాజు, రమేష్, గోపాల్‌రావులు ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐడీ సీఐ తురక అజయ్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావు, గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, డాక్టర్ గుడి పూడి చినరాజు, డాక్టర్ సిద్దార్థ, డాక్టర్ కొమరాబత్తిన రత్తయ్య, డాక్టర్ కార్యంశెట్టి సుస్మిత, వాసవి అమ్మవారి దేవాలయ చైర్మన్ పొట్టి నాగ మల్లేశ్వరరావు, వ్యాపారవేత్త పావులూరి హరీష్, శాఖమూరి సీతారామయ్య పాల్గొన్నారు.

సాధన ఆశ్రమానికి నిత్యావసర వస్తువులు



సాధన ఆశ్రమానికి నిత్యావసరాలు అందజేస్తున్న ఎంఈవో శ్రీనివాసరావు తదితరులు

సత్తెనపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఖమ్మంకు చెందిన షేర్ ద విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని సాధన అనాథ వృద్ధుల ఆశ్రమానికి ఆదివారం ఎంఈవో శ్రీనివాసరావు చేతుల మీదుగా మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులతో పాటు మంచాలు, బెడ్లు, కూలర్, మిక్సీ, సీలింగ్ ఫ్యాన్లు, టేబుల్ ఫ్యాన్‌లు, గీజర్, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు నారాయణ, ఆశ్రమ అధ్యక్షుడు పీ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేర్ ద విజన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు నారాయణ, ఎంఈవో శ్రీనివాసరావును సాధన అనాథ వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

బాంబు స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు


బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న బాంబు స్క్వాడ్

పిడుగురాళ్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణ పోలీసులు ఆదివారం రైల్వే స్టేషన్, బస్ స్టేషన్‌లలో, పార్శిల్ కార్యాలయాలను, ప్రయాణికుల లగేజీతో పాటు పరిసర ప్రాంతాలను తనిఖీలు నిర్వహించారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ఆయా ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేపట్టడంతో పాటు అనుమానిత వ్యక్తులను విచారించారు. ఎస్ఐ అమీర్, సిబ్బంది ఈ తనిఖీలలో పాల్గొన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న చిలకలూరిపేట రూరల్ పోలీసులు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

చిలకలూరిపేటలో వాహనాల తనిఖీలు

చిలకలూరిపేట, మే 11 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట రూరల్ పోలీసులు ఆదివారం రాత్రి విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు, ఎస్ఐ అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో చీరాల-చిలకలూరిపేట మార్గంలో పసుమర్రు గ్రామం వద్ద వాహనాల తనిఖీ జరిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, ఓవర్ లోడింగ్, వేగంగా వాహనాలు నడపడం వంటి విషయాలపై దృష్టి సారించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. కొన్ని కేసులు నమోదు చేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రేపు మెగా వైద్యశిబిరం

వినుకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని గంగినేని కళ్యాణ మండపం ఆవరణలో ఈ నెల 13వ తేదీన ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఇండోసేకప్ కెమికల్స్ వారి సహకారంతో మల్టీ సూపర్ స్పెషాలిటీ సేవలతో, కాటూరి మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్ వారి నిర్వహణలో ఉచిత మెగా వైద్యశిబిరం జరుగుతుందన్నారు. ఈ వైద్యశిబిరంలో అన్నిరకాల వ్యాధులకు చికిత్స అందజేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు.

యోగ శిక్షణ ముగింపు ఆనంద మహోత్సవం

నరసరావుపేట టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రావిపాడు రోడ్డులో ఉన్న ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత యోగ శిక్షణ ముగింపు ఆనంద మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణకు 28రోజుల పాటు హాజరైన సాధకులకు శిబిర నిర్వాహకుడు జల్లి శ్రీనివాసరావు జ్ఞాపికలు అందజేశారు. శ్లోకాలు కంఠతాచేసి చెప్పిన వారికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. సాధకులకు శ్రీవెంకటేశ్వర యోగ సేవ కేంద్రం వ్యవస్థాపకులు ఏ వెంకటేశ్వర యోగి ఫోన్‌లో ఆశీర్వచనాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో కూనిశెట్టి వెంకటజనార్ధనరావు, బత్తుల మురళి, గం గూరి శ్రీనివాసరావు, కాపుగంటి శివప్రసాదు, కనమర్లపూడి శారద, బండి కొండారెడ్డి, రాగిడి నాగలక్ష్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేరూరుపాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా బొప్పూడి శ్రీనివాస్

బొల్లాపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పేరూరుపాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా బొప్పూడి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. గతంలో మండల టీడీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా, మండల తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, అర్ధలపూడి శ్రీనివాసరావు, కాసరగడ్డ గోవిందరాజులు, కాట్ల సుబ్బయ్య, కాట్ల వెంకటేశ్వర్లు, కాసరగడ్డ లింగయ్య, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసరగడ్డ హనుమంతరావు, రావూరి నరసింహారావు, గుర్రం నరసింహారావు, గరికపాటి శరత్, బీసీ, ఎస్సీ సెల్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శంకరభారతీపురం పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నరసరావుపేట టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మండలం లింగంగుంట్ల పీడబ్ల్యూడీ కాలనీలో ఉన్న శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001 పదో తరగతి విద్యార్థుల, పూర్వ ఉపాధ్యాయుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. నాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అదే విధంగా 80సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయుడు అబ్బూరి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు పాఠాలను బోధించిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో రవిశంకర్, పవన్, లత, పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో ఘనంగా శ్రీలక్ష్మీనరసింహ జయంతి

ఈపూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి జయంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ మోదుగుల నరసింహారావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు.

మండుటెండల్లో ఆహ్లాదాన్నిస్తున్న చెట్లు


నాదెండ్ల - గణపవరం మార్గంలో చెట్లు

నాదెండ్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): గణపవరం - నాదెండ్ల రహదారిలో ఇరువైపులా ఉన్న చెట్లు మండు వేసవిలో ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. సుమారు కిలోమీటరు దూరంలో రెండువైపులా రహదారి పక్కన ఉన్న ఈ చెట్లతో వాహనదారులు చల్లని గాలితో కొంతసేపు సేద తీరుతున్నారు. యువకులు కూడా ఫొటోలు తీసుకుంటూ ఆ రహదారిలో చెట్ల కింద కాలక్షేపం చేస్తున్నారు. ఇలా మంచి వాతావరణంతో పాటు పర్యావరణానికి మేలుచేసే ఇలాంటి చెట్లను ప్రతి రహదారికి ఇరువైపులా పెంచాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

పోలీసులపై మాజీ మంత్రి తీరు అభ్యంతరకరం

రజనీ తీరుపై టీడీపీ నాయకుల ధ్వజం


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

చిలకలూరిపేట, మే 11 (ఆంధ్రజ్యోతి): పోలీసులపై మాజీ మంత్రి విడదల రజని వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉందని చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. శ్రీకాంత్ రెడ్డి అరెస్టు నేపథ్యంలో మాజీమంత్రి విడదల రజనీపై ఆదివారం చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు మాట్లాడుతూ సొంత మరిదిని అరెస్టు చేసి 15రోజులు దాటినా స్పందించని రజని శ్రీకాంత్‌రెడ్డి అరెస్టుపై ఇంతలా స్పందించడం ఎందుకన్నారు. ఒక మోసగాడిని కారులో తిప్పుకుంటూ, విధి నిర్వహణలో భాగంగా అరెస్టు చేయడానికి వెళ్ళిన పోలీసులను అడ్డుకోవటం చట్టవిరుద్ధం అని మాజీ మంత్రికి తెలియకపోవడం విచారకరమన్నారు. చట్టాల గురించి మాట్లాడుతున్న రజనీకి గతంలో చట్ట వ్యతిరేకంగా జరిగిన సంఘటనలు గుర్తు చేసుకోవాలని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ బాబును ఎటువంటి నోటీసులు లేకుండా అరెస్టు చేసి, సుమారు 12గంటలు ఎక్కడ ఉంచారో కూడా తెలియచేయకుండా, విజయవాడలో అన్ని స్టేషన్లకు తిప్పి, పైశాచిక ఆనందం పొందినప్పుడు చట్టం గుర్తు రాలేదా అని వారు ప్రశ్నించారు. చిలకలూరిపేటలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ప్రారంభించడానికి వెళ్ళిన సందర్భంలో పుల్లారావుపై దళిత అధికారిణిని అడ్డు పెట్టుకుని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టినప్పుడు ఈ చట్టం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ పిల్లి కోటిని పోలీసులు హింసిస్తున్న సన్నివేశాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించినపుడు బడుగు, బలహీన వర్గాల హక్కుల అణచివేతలు మీకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసం పసుమర్రు రైతుల వద్ద జరిపిన భూమి కొనుగోళ్లలో ముందుగానే వారి వద్ద నుంచి చెక్కులు తీసుకున్న చరిత్రను ప్రాంత ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. యడవల్లి దళిత రైతుల భూములను కాజేసి, పార్టీ పెద్దలకు పంచి, మంత్రి పదవిని పొందిన సంగతి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలుసునని, టీడీపీపై అనవసరమైన నిందలు వేస్తే సహించబోమని, చేసిన పాపాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. పోలీసులకు సహకరించి నిందితుడిని అక్కడే అప్పగించి ఉంటే, ఇంత రాద్ధాంతం జరిగేది కాదన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర వంటి నేతలను అక్రమంగా అరెస్టుచేసిన రోజు మీకు అది అన్యాయంగా అనిపించలేదా అని ప్రశ్నించారు.

సమావేశంలో టీడీపీ నేతలు జరీనా సుల్తానా, ఎం.రత్నకుమారి, ఐ.జగదీష్, పఠాన్ సమద్‌ఖాన్, ఎం.రవి, సాయిబాబు, దశరథరామయ్య, పిల్లి కోటి, ఎస్.సదాశివరావు, కరిముల్లా, బి. సత్యనారాయణ, జవ్వాజి మదన్, మురకొండ మల్లిబాబు, అజహరుద్దీన్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు రూ.48వేల కోట్ల కేటాయింపు

వడ్డెర సాధికార సమితి పల్నాడు జిల్లా అధ్యక్షుడు నరసింహారావు

నరసరావుపేట టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌లో 2025-26లో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు రూ.48వేల కోట్లు కేటాయించారని వడ్డెర సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు తిరుమలకొండ నరసింహారావు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేశారని, బీసీల మనోభావాలను గుర్తిస్తూ వడ్డే ఓబన్న వంటి మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించారన్నారు. చట్టసభలలో బీసీలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకున్నారని, గత ప్రభుత్వం ఈ విషయంలో విఫలమై 34శాతం రిజర్వేషన్ కాపాడలేకపోయిందన్నారు. సివిల్ సర్వీసెస్ కోచింగ్ కోసం విజయవాడలోని గొల్లపూడిలో ప్రత్యేక బీసీ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటుచేసి, వందమందికి ఉచిత శిక్షణ ఇచ్చారని తెలిపారు. మెగా డీఎస్సీ కోసం 26జిల్లాల్లో బీసీ స్టడీ సర్కిళ్ళ ద్వారా జిల్లాకు 220మంది వంతున 572మందికి ఉచిత శిక్షణ అందిస్తున్నారని వివరించారు. ఈ శిక్షణతో 16,347 టీచర్ పోస్టులలో అధికభాగం బీసీ అభ్యర్థులు దక్కించుకునే అవకాశం కలుగుతుందన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక, నిలిచిపోయిన బీసీ భవనాలను పూర్తిచేయడానికి రూ.10.12కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, చిత్తూరు, శ్రీకాకుళం భవనాలు పూర్తిచేశారని, మిగిలిన మూడు భవనాలను త్వరలో పూర్తిచేస్తారని తెలిపారు. వసతి గృహాలకు అవసరమైన వంట పాత్రలు, విద్యార్థులకు అవసరమైన సామగ్రి కొనుగోలు కోసం రూ.18కోట్లు ఇచ్చారని, విద్యార్థులు చదువుకునేందుకు ఏ రకమైన అసౌకర్యం కలగకుండా 642 వసతి గృహాలలో నిరంతరం విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చేనేతలకు మగ్గాలకు 200, మరమగ్గాలకు 500యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నారన్నారు. చేనేత వస్త్రాల విక్రయాలపై 5శాతం జీఎస్టీ మినహాయించారని, నూతన టెక్స్‌టైల్స్ పాలసీ తీసుకొచ్చారని వివరించారు.

మతుకుమల్లిలో నిలిచిన రేషన్ పంపిణీ

● ఐదు నెలలు కొనసాగిన పోలీసుల విచారణ
● నిర్లక్ష్యంగా అధికారుల తీరు

మతుకుమల్లి (శావల్యాపురం) మే 11 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలంలోని మతుకుమల్లి గ్రామంలో ఈ నెల రేషన్ పంపిణీ పూర్తిగా నిలిచిపోయిందని గ్రామస్థులు ఆదివారం ఆరోపించారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామంలో డీలర్‌గా విధులు నిర్వహించిన వ్యక్తి నిల్వల్లో వ్యత్యాసం ఉంచి రాజీనామా చేయడంతో అప్పటి నుంచి రేషన్ పంపిణీ సక్రమంగా జరగడం లేదన్నారు. రాజీనామా చేసేప్పుడు సుమారు 80క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వలను అధికారులకు అప్పగించాల్సి ఉండగా కేవలం 10క్వింటాళ్ల మాత్రమే వీఆర్వోకి అప్పగించి చేతులు దులుపుకున్నాడని, మండల తహసీల్దార్‌కు సమర్పించాల్సిన రాజీనామా పత్రాన్ని వీఆర్వోకి ఇచ్చాడని, వీఆర్వో అవేమీ పట్టించుకోకుండా డీలర్ అప్పగించిన నిల్వలను మాత్రమే తీసుకున్నాడని ఆరోపిస్తున్నారు. అనంతరం నిల్వల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు డీలర్‌పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎటువంటి విచారణ చేయకుండా పోలీసులు 5నెలలపాటు జాప్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల నుంచి ఎటువంటి సమాధానం లేకపోవడంతో రెవెన్యూ అధికారులు కూడా మిన్నకుండిపోయారని తెలిపారు. ఇప్పటి వరకు డీలర్ల వద్ద ఉన్న నిల్వలను పరిగణలోకి తీసుకోకుండా రేషన్‌ను అందజేసిన ప్రభుత్వం ప్రస్తుతం డీలర్ల వద్దనున్న నిల్వలు తగ్గించి మిగిలిన రేషన్‌ను మాత్రమే పంపిస్తుండడంతో జరిగిన వృత్తాంతం వెలుగులోకి వచ్చిందన్నారు. డీలర్‌లు ప్రభుత్వం ఇచ్చిన రేషన్ మాత్రమే పంపిణీచేసి మిగిలినవారికి లేదని చెప్పడంతో కార్డుదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. డీలర్లకు ఇదంతా సమస్యగా మారడంతో ఈనెల రేషన్‌పంపిణీ పూర్తిగా నిలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి గ్రామంలో రేషన్ పంపిణీని పునరుద్ధరించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై ఎస్ఐ లోకేశ్వరరావును వివరణ కోరగా వీఆర్వో మాకిచ్చిన నిల్వలపట్టిక ఆధారంగా వ్యత్యాసాలు లేవని, ఆర్ఐ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరుగుతోందన్నారు. తహసీల్దార్ అర్జున్‌నాయక్‌ను వివరణ కోరగా కొత్తగా విధుల్లో చేరానని, జరిగిన విషయంపై వెంటనే విచారణ జరిపించి రేషన్ పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు తీసుకొంటానని తెలిపారు.

వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ


ఆశ్రమంలోని వృద్ధురాలికి పండ్లు, బిసెట్లు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణకుమారి

యడ్లపాడు, మే 11 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిమ్మాపురం నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేటలోని శ్రీసాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు ఆదివారం పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సువర్ణకుమారి మాట్లాడుతూ ఎంతోమంది వృద్ధులను చేరదీసి ఆదరిస్తున్న ఆశ్రమం నిర్వాహకురాలు షేక్ అమీనా అభినందనీయులన్నారు. వృద్ధులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. మాతృదినోత్సవం నాడు వృద్ధులను కలుసుకుని వారితో గడపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ప్రసాదరావు, కార్యదర్శి కె.శిల్ప తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నరసరావుపేట లీగల్, మే 11 (ఆంధ్రజ్యోతి): రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సూచనల మేరకు ఆదివారం నరసరావుపేట తాలూకా కెమిస్ట్ అండ్ డ్రగిస్టు అసోసియేషన్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. శిబిరంలో 36మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా డ్రగ్ కంట్రోలర్ దాతి సునీతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు, డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


మట్టితో కళాకృతుల తయారీలో విద్యార్థులకు సూచనలిస్తున్న శిక్షకుడు లక్ష్మణరావు, విద్యార్థులు తయారు చేసిన వివిధ కళాకృతులు

మట్టితో ఆకృతుల తయారీపై శిక్షణ

యడ్లపాడు, మే 11 (ఆంధ్రజ్యోతి): సామాజిక సాంస్కృతిక వేదిక బాసట ఆధ్వర్యంలో నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 28 న ప్రారంభమైన ఈ శిక్షణ తరగతులలో భాగంగా ఆదివారం మట్టితో ఆకృతుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడకు చెందిన నైపుణ్యవంతుడు లక్ష్మణరావు మట్టితో కళాకృతులు ఎలా తయారు చేయాలో సూచనలు చేయడంతోపాటు కొన్ని రూపాలను చేసి చూపారు. ఆయన సూచనలతో విద్యార్థులు చక్కటి కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ రకరకాల బొమ్మలు, అలంకార వస్తువులు, గృహోపకరణాల్ని మట్టితో తయారుచేసి అందర్నీ ఆశ్చర్యపరచారు. ఓ విద్యార్థి అంతర్జాతీయ మాతృదినోత్సవంను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన మాతాశిశు మట్టి బొమ్మ విశేషంగా ఆకర్షించింది. ఈ సందర్భంగా బాసట అధ్యక్షుడు కాళిదాసు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యాల వృద్ధికి ఈ శిక్షణ దీపస్తంభం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పీటర్, లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్, రామకృష్ణ, వినయ్‌కుమార్, బేగం, నాగరాజు, డాక్టర్ జున్నుసాహెబ్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోరంబోకు స్థలాన్ని మా సంస్థకు విక్రయించరూ..

● కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు గడిపూడి వెంకటరాయుడు

వినుకొండ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెల్లటూరు రోడ్డులోని ప్రభుత్వ పోరంబోకు స్థలాన్ని ఆక్రమణ నుంచి తొలగించి మా సంస్థకు విక్రయించాలని కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు గడిపూడి వెంకటరాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామీణ పేద బాలికలు 160మందికి, బాలురకు 50మందికి ఉచితంగా విద్యను అందిస్తున్నామని, సంస్థ సేవా కార్యక్రమంలో భాగంగా వెల్లటూరు రోడ్డులోని శ్మశానాన్ని ఆధునికీకరించినట్లు తెలిపారు. వినుకొండలో ప్రత్యేకంగా బాలికల జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో సంస్థకు ఉన్న 2.60 ఎకరాల స్థలానికి ఆనుకొని ఉన్న 3.50ఎకరాల ప్రభుత్వ కుంట పోరంబోకు స్థలాన్ని సంస్థ కొనుగోలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని గతంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులుకు విన్నవించడం జరిగిందన్నారు. వెంటనే వారు తహసీల్దార్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. డి.నెం.721/1, 721/2ఎ, 721/2బీలోని 3.50 ఎకరాల స్థలాన్ని కొందరు ఆక్రమించుకొని రిజిస్టర్ చేయించుకొని కన్వర్షన్ చేయించి అమ్మకానికి పెట్టినట్లు తెలిసిందని, అధికారులు స్పందించి ఆ స్థలాన్ని ఆక్రమణ నుంచి కాపాడి జూనియర్ కాలేజీ ఏర్పాటుకు విక్రయించాలని కోరారు.

ఘనంగా భీమలింగేశ్వరస్వామి రథోత్సవం


శ్రీభీమలింగేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నరసరావుపేట, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శ్రీగంగా పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. పాతూరులోని శివాలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం పురవీధుల గుండా సాగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పూజలుచేసి రథోత్సవను ప్రారంభించారు. మహిళల కోలాటాలు, కేరళ వాయిద్యాలతో రథోత్సవం కోలాహలంగా జరిగింది. రథోత్సవంలో ఎమ్మెల్యే కొద్దిసేపు కోలాటం చేశారు. భక్తులు రథంను లాగి పూజల్లో పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 50ఏళ్ల అనంతరం జరిగిన రథోత్సవంలో భక్తులు ఆనందోత్సాలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


పల్లకిని మోస్తున్న జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, భక్తులు

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి జయంతి

వినుకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొండమెట్ల వద్ద ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో 108మంది పొంగళ్ల 108పొయ్యిల మీద కుంభ పొంగలి మహిళా భక్తులు నిర్వహించారు. ముఖ్యఅతిథి పాల్గొన్న జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి ఊరేగింపును ప్రారంభించారు. అనంతరం గో సంరక్షణ ఆశ్రమ నిర్మాణ రెండో శ్లాబ్ నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరోత్సవంలో 108మంది మహిళా భక్తులు ఉత్సవమూర్తితో దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. మేళతాళాలతో స్వామివారి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వామికి కుంభ పొంగలి మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాది పోట్లూరి సైదారావు, ననిశెట్టి లక్ష్మీనారాయణ, జెట్టి శ్రీను, కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు, బద్దిక నరసింహారావు, కాకుమాను రామారావు, విశ్వరూపచారి, ఏటుకూరు కృష్ణవేణి, భూదేవమ్మ, సరస్వతి, భ్రమరాంబ, నాగలక్ష్మి, ఆశ్రమ నిర్మాణ దాతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల

ఈపూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఈపూరులో ఆదివారం నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల ఘనంగా జరుపుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. రాత్రికి కుంకుమ బండి ఊరేగించారు.


రొంపిచర్లలో వీర జవాన్ మురళీ నాయక్‌కు నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

వీర జవాన్‌కు ఘన నివాళి

రొంపిచర్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన రొంపిచర్ల చెరువు కట్ట సెంటర్‌లో భారత్, పాక్ యుద్ధంలో అమరుడైన వీరజవాన్ మురళీ నాయక్‌కు ఆదివారం వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పాక్ ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెచ్చగొట్టే చర్యలను ఆపాలని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో టూరిస్టులను కాల్చి చంపటం దారుణమన్నారు. పాక్ ప్రేరేపిత చర్యలను భారత్ సైన్యం తిప్పి కొడుతుందని తెలిపారు. పాకిస్తాన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సరికొండపాలెం తండాలో ...

బొల్లాపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): దేశ సరిహద్దులో వీర మరణం పొందిన మురళీ నాయక్‌కు మండలంలోని సరికొండపాలెం తండాలో కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మురళీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంకోసం అమరుడైన మురళీకి సంతాప సూచకంగా ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వారి కుటుంబ సభ్యుల ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంగానాయక్, తండా యువత పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం


ప్రత్యేక అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి, స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, తదితరులు

నరసరావుపేట టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాలపాడు రోడ్డు ప్రశాంతి నగర్‌లో ఉన్న చిన్న సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ముందుగా గోపూజ, గణపతిపూజ, మండపారాధన నిర్వహించారు. అనంతరం అభిషేకం, ఆకు పూజ, సువర్చలా హనుమత్ కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ జరిగింది. స్వామి వారిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం భజనలు, కోలాటాలతో స్వామివారి ఊరేగింపు మహోత్సవం జరిగింది. రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు బీ శ్రీనివాసరావు, రావిశ్ళ నాగేశ్వరరావు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.